క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



తిమ్మాపురంలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న నాయకులు

అర్వపల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కన్నీళ్లు తప్పవని వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీ ఆవాసం జ్యోతులనగర్‌లో ఆదివారం ఎడ్ల నర్సయ్య, లక్ష్మీనర్సయ్య, జ్యోతుల వీరన్న, పాలెల్లి మల్లయ్య, ఎడ్ల సంతోష్, సైదులు, అన్నపూర్ణ, శ్రావణి, చిట్టిబాబు, నాగరాజుతో పాటు కొంతమంది బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు దశరథరామారావు, మంగదుడ్ల మల్లయ్య, చల్లా వేణుధర్‌రెడ్డి, సదానందరావు, బొడ్డు వెంకన్న, రామయ్య, కాంతారావు, బొల్లం ప్రభాకర్, సత్యనారాయణ, శ్రీనివాస్, నర్సయ్య, శ్రీను, మధుసూదన్‌రావు, సాయి, రాంబాయమ్మ, నాగమ్మ, కళమ్మ, దివ్య, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ నాయకుడికి నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు నల్లగుంట్ల ఉప్పలయ్య మృతిచెందారు. దీంతో అతడి మృతదేహానికి ఆదివారం పలువురు నాయకులు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, సూర్యాపేట జెడ్పీటీసీ జీడి భిక్షం, సీపీయూఎస్ఐ(ఆర్ఎం) జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య, సామాజిక తెలంగాణ మహాసభ జిల్లా నాయకుడు దడిపల్లి వెంకట్, మాజీ ఎంపీపీ రత్నం మల్లేషం, మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి, కందుల చినతిరుమల్‌రావు, సత్యం నాయుడు, సంపత్, బానాల వినోద్‌రెడ్డి, జీడి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



నాగారంలో చిప్పలపల్లి రాజు మృతదేహానికి నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ మణిమాల

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి రాజు(40) రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆదివారం మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి భౌతికకాయాన్ని స్థానిక వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల సందర్శించి, మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, కూరం వెంకన్న, కన్నెబోయిన భద్రయ్య, చిప్పపల్లి మల్లేష్, ఎల్కా సైదులు, దేవరకొండ మురళి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



లింగయ్య కుటుంబీకులను పరామర్శిస్తున్న బీరవోలు సోమిరెడ్డి, తదితరులు

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వజ్జె లింగయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబీకులను ఆదివారం డీసీసీబీ మాజీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డి, సూర్యాపేట మున్సిపల్ కౌన్సిలర్ వట్టె రేణుక జానయ్యాయాదవ్, బీరవోలు విక్రంరెడ్డి తదితరులు పరామర్శించారు.

కాంగ్రెస్‌తోనే పేదల బతుకుల్లో మార్పు

అర్వపల్లి : కాంగ్రెస్‌తోనే పేదల బతుకుల్లో మార్పు వస్తుందని నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ క్రైం బ్యూరో ఆఫ్ ఇండియా సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడు రింగు సాయితేజ అన్నారు. ఆదివారం అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడం కోసం భువనగిరిలో చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి



సూర్యాపేటలోని పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్



తుంగతుర్తిలో ఎన్నికల ఏర్పాట్లలో పాల్గొన్న అధికారులు



తుంగతుర్తిలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్లు



అర్వపల్లి : కాసర్లపహాడ్ పోలింగ్ కేంద్రం వద్ద సామగ్రితో సిబ్బంది



మద్దిరాల : పోలుమల్ల ప్రభుత్వ పాఠశాలకు చేరుకున్న సిబ్బంది

తుంగతుర్తి : పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత తెలిపారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను పోలింగ్ సిబ్బందికి పంపిణీ చేసి మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 2,59,265 ఓటర్లు ఉన్నారని వీరిలో 1,28,719మంది పురుషులు, 1,30,539 మంది స్త్రీలు, ఇతరులు 7 ఉన్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో 326 పోలింగ్ స్టేషన్‌లను, 34 రూట్‌లను ఏర్పాటు చేశామని, ఎన్నికల నిర్వహణ కోసం 383 మంది పీఓ, 383 మంది ఏపీఓలు, 766 మంది ఓపీఓలను నియమించినట్లు తెలిపారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వృద్ధులకు, వికలాంగులకు వీల్‌చైర్లు, మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. అలాగే జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రియాంక ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, తహసీల్దార్ రమాణారెడ్డి, సెక్టోరియల్ అధికారులు, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరిలో 40 పోలింగ్ బూత్‌లు..

తిరుమలగిరి : సోమవారం జరుగనున్న పార్లమెంటు ఎన్నికలకు తిరుమలగిరి మండలంలో 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ సిబ్బంది ఆదివారం పోలింగ్ సామగ్రితో కేంద్రాలకు చేరుకున్నారు. ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు.



తుంగతుర్తిలో స్ట్రాంగ్ రూంల నుంచి ఈవీఎంలను తీసుకొస్తున్న సిబ్బంది

అర్వపల్లి : పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి జాజిరెడ్డిగూడెం మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. మొత్తం 32 బూత్‌లలో 24,171 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తిమ్మాపురం, కొమ్మాల, కుంచమర్తిలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. అరుణాచల్‌ప్రదేశ్, తమిళనాడు ప్రాంతాలతో పాటు స్థానిక పోలీసులను బందోబస్తుకు నియమించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎస్ఐ యాకూబ్ కోరారు.

అత్మకూర్ (ఎస్) : మండల వ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఆత్మకూరు మండలంలో 41,694 మంది ఓటర్లు ఉండగా 21,756 మంది మహిళలు, 21,408 మంది పురుషులు ఉన్నారు. వీరంతా ఓటుహక్కును వినియోగించుకునేందుకు గాను మొత్తం 51 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరిగేందుకు మండల వ్యాప్తంగా 51 మంది పీఓలు, 102 మంది ఏపీఓలు, 51 మంది బీఎల్‌ఓలను కేటాయించారు. మండలాన్ని నాలుగు సెక్టార్లుగా 6, 14, 15, 16 చొప్పున విభజించినట్లు తహసీల్దారు వినోద్ కుమార్ తెలిపారు. 6వ సెక్టార్‌కు ఇరిగేషన్ డీఈ నగేష్, 14వ సెక్టార్‌కు వ్యవసాయాధికారి దివ్య, 15వ సెక్టార్‌కు జెడ్పీహెచ్ఎస్ గట్టికల్ ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, 16వ సెక్టార్‌కు ఇరిగేషన్ ఏఈ రామారావులు సెక్టార్ అధికారులుగా విధులు నిర్వహించనున్నారని తెలిపారు.



తుంగతుర్తిలో ఎన్నికల ఏర్పాట్లు చేసుకుంటున్న అధికారులు

మద్దిరాల : పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల స్పెషల్ ఆఫీసర్ నాగయ్య, ఎంపీడీఓ సత్యనారాయణ తెలిపారు. మండలంలోని 31 పోలింగ్ కేంద్రాలకు ఆదివారం సాయంత్రం ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. మండలంలో మొత్తం 25,078మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నట్లు అధికారులు తెలిపారు.

నాగారం : సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మండలంలో పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల నిర్వహణ అధికారులు పోలింగ్ సామగ్రితో ఆదివారం సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. నాగారం మండలంలో మొత్తం 24,246మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం 29 బూత్‌లు ఏర్పాటు చేశారు. 29 మంది పీఓలు, 29 మంది ఏపీఓలు, 108మంది ఇతర పోలింగ్ సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారని తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. వర్ధమానుకోటలో 4, డి.కొత్తపల్లిలో 2 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించినట్లు పేర్కొన్నారు.

పెన్‌పహాడ్ : పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆదివారం మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఎంసీసీ అధికారి వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లకు సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. మండలంలో మొత్తం 33473మంది ఓటర్లు ఉన్నారని అందులో 16351మంది పురుషులు, 17122మంది స్త్రీలు ఉన్నట్లు తెలిపారు. ఎస్ఐ రవీందర్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నూతనకల్ : పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆదివారం మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాసరావు మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 28582మంది ఓటర్లు ఉన్నారని అందులో 14280మంది పురుషులు, 14302మంది స్త్రీలు ఉన్నట్లు తెలిపారు.



తిరుమలగిరి ఎన్నికల నిర్వహణ కోసం సామగ్రిని సిద్ధం చేస్తున్న సిబ్బంది



తుంగతుర్తిలో ఎన్నికల ఏర్పాట్లలో పాల్గొన్న విద్యుత్ సిబ్బంది



పెన్‌పహాడ్ : మాచారంలో పోలింగ్ కేంద్రం వద్ద సామగ్రితో ఎన్నికల అధికారులు



నూతనకల్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు



అర్వపల్లిలో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది



నాగారంలో ఏర్పాట్లు చేస్తున్న పోలింగ్ సిబ్బంది



తిరుమలగిరిలో మోడల్ పోలింగ్ కేంద్రం..



తుంగతుర్తిలోని మోడల్ పోలింగ్ కేంద్రం..

కాంగ్రెస్ పార్టీలో చేరిక



నాగారం : పస్తాలలో కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్న వివిధ పార్టీల కార్యకర్తలు

నాగారం : మండల పరిధిలోని పస్తాల గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండగొర్ల కుమారస్వామి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన కండె శ్రీను, పులుసు కృష్ణ, నర్సయ్య, పులుసు నవీన్, బండగొర్ల లింగస్వామి, కట్ల ఉప్పలయ్య, నాతి భిక్షమయ్య, నాతి రాములు, నాతి సత్తయ్య, నాతి శ్రీనులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బుక్క శ్రీను, వడ్లకొండ వెంకన్న, చిత్తలూరి రమేష్, కండె అంజయ్య, విక్రం, కండె ఎల్లయ్య, వడ్లకొండ వేణు, పల్సం సైదులు, జటంగి మల్లయ్య, అంజయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15 నాటికి రూ.2లక్షల రుణమాఫీ



అడివెంలలో మాట్లాడుతున్న రేఖ

అర్వపల్లి : ఆగస్టు 15 నాటికి రూ.2లక్షల రుణమాఫీని ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి, రేఖ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ డాక్టర్ బోయలపల్లి రేఖ అన్నారు. ఆదివారం అడివెంలలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వ ఆరు గ్యారంటీలలో ఇప్పటికే కొన్ని అమలు అయ్యాయని, మిగిలినవి ఎన్నికల తర్వాత అమలవుతాయని తెలిపారు. ప్రభుత్వం మహిళాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పేరెల్లి ఉప్పలి, సత్య, మంగ, నాగయ్య, వెంకటనర్సు, సైదులు, రాములు, జాని, లోకేష్, వెంకన్న, మంజుల, కాంతమ్మ, మమత, సుజాత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెరువు మట్టి తరలింపు



మట్టిని తరలించేందుకు నిలిపిన ట్రాక్టర్

చివ్వెంల : మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ లాభార్జన కోసం గత కొద్ది రోజులుగా గ్రామ శివారులోని పెద్ద చెరువు మట్టిని గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల వారి వ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా సాగుతోంది. అధికారులు స్పందించి అక్రమంగా మట్టి తరలిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తిరుమలగిరిలో ట్రాఫిక్ అస్తవ్యస్తం

- రోడ్లను అద్దెకు ఇస్తున్న ఇళ్ల యజమానులు
- సాయంత్రం వేళలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం
- పట్టించుకోని అధికారులు



తిరుమలగిరిలో రోడ్డుపై విక్రయాలు జరుపుతున్న వ్యాపారులు



తిరుమలగిరిలో రోడ్డుపై నిలిపిన వాహనాలు

తిరుమలగిరి : సొమ్ము ఒకరిది.. సోకు ఒకరిదే అంటే ఇదేనేమో.. ప్రభుత్వ రోడ్లను సైతం అద్దెకు ఇచ్చి నెల నెలా సొమ్ము చేసుకుంటున్నారు తిరుమలగిరి పట్టణంలోని కొందరు యజమానులు. వ్యాపారులు డబ్బులు ఇస్తున్నాం కదా అని రోడ్లపైనే విక్రయాలు చేపడుతున్నారు. ఫలితంగా రోడ్లు ఇరుకుగా మారుతున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్, పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదు.

ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం..

తిరుమలగిరి క్రాస్ రోడ్డులో ప్రధాన రహదారి వెంబడి ఉన్న షాపులకే కాదు రోడ్లకు కూడా డిమాండ్ పెరుగుతుంది. కొందరు బిల్డింగ్ యజమానులు, షాపులు అద్దెకు తీసుకున్న వారు భవనాల ఎదుట చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి నుంచి నెల నెలా అద్దెలు వసూలు చేస్తున్నారు. రోడ్లపై వ్యాపారాలు నిర్వహించడానికి రూ.4 వేల నుంచి రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. పండ్ల వ్యాపారులు, జ్యూస్ బండ్లు, చక్రాల బండ్లు నడుపుకునే వారు, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు రోడ్లపైనే వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్లపైనే వాహనాలు నిలుపుతుండటంతో మరింత ఇబ్బంది అవుతోంది. చాలామంది రోడ్లపై అనుమతులు లేకుండా షాపులు నిర్వహిస్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి..

సూర్యాపేట–జనగామ, వలిగొండ–తొర్రూరు జాతీయ రహదారులు స్థానిక తెలంగాణ చౌరస్తా నుంచి వెళ్తుండటంతో వాహనాల రద్దీ రోజు రోజుకూ అధికమవుతోంది. ఎటు నుంచి ఏ వాహనాలు వస్తున్నాయో తెలియని పరిస్థితి నెలకొన్నది. దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. చౌరస్తాలో సిగ్నల్స్ ఏర్పాటు చేయడంతోపాటు ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహిస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని పలువురు వాహనదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నోటీసులు అందజేస్తాం

చిరు వ్యాపారులు రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలి. ఇబ్బంది కలిగించిన వారికి నోటీసులు అందజేస్తాం. రోడ్లపై ఇష్టారీతిన తోపుడు బండ్లు ఏర్పాటు చేసేవారిని, విక్రయాలు జరిపే వారిని వెనక్కి జరిపిస్తాం.

– రామ దుర్గారెడ్డి, మున్సిపల్ కమిషనర్, తిరుమలగిరి

ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి



పూజలు చేస్తున్న పురోహితులు

గరిడేపల్లి : మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బ్రహ్మణోత్తముల చేత ఆదిశంకరాచార్య స్వామి వారి పూజ, భజన కార్యక్రమం విశేషంగా నిర్వహించారు. ఆదిశంకరాచార్య ఆరుద్ర నక్షత్రం అన్ని ఆకారాలు కలిసి రావటం చాలా విశేషమైన రోజు అని తెలిపారు. జన్మ నక్షత్రమైనటువంటి అర్ధ నక్షత్రం రోజు ఆదిశంకరాచార్య విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించటం పుణ్య ఫలమన్నారు. పూజా కార్యక్రమంలో రాయప్రోలు భద్రయ్య శర్మ, శ్రీ రామయ్య శర్మ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో భారీ వర్షం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో ఈదురు గాలులు వీచాయి. దాదాపు గంట పాటు ఏకధాటిగా వర్షం కురిసింది. దీంతో పలువురు ఇబ్బందులు పడ్డారు. ఇన్నాళ్లు ఎండలకు అల్లాడిన ప్రజలు ఈదురు గాలులకు తోడు వర్షం కురిసి వాతావరణం ఒక్క సారిగా చల్లబడటంతో ఒకింత సేదదీరారు. ఈదురు గాలులు బలంగా వీచడంతో ముందు జాగ్రత్త చర్యగా విద్యుత్ సిబ్బంది పట్టణంలో విద్యుత్ సరఫరాను నిలిపి వేశారు. వర్షం వెలిసిన అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సర్వోత్తమ్ రెడ్డి

చివ్వెంల : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గాయంవారిగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్, జెర్రిపోతుల క్రిష్ణయ్య, కలకోట్ల సంజీవ, ధరావతు భీక్యా, సైదులు, రాములు, శేఖర్, వరప్రసాద్, మోహన్, సాయిక్రిష్ణ, మల్సూర్, సతీష్, రవి, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మృతులకు ఎమ్మెల్యే సామేల్ నివాళి



చిప్పలపల్లి రాజు మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



తిరుమలగిరిలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నాగారం : మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి రాజు(40) రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆదివారం మృతి చెందాడు. మృతుడి భౌతికకాయాన్ని ఎమ్మెల్యే మందుల సామేల్ సందర్శించి, మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యాయాదవ్, కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, మంగదుడ్ల దశరథ, సాయికుమార్ పాల్గొన్నారు.

నివాళులర్పించిన జెడ్పీటీసీ..

నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త చిప్పలపల్లి రాజు రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందడంతో స్థానిక జెడ్పీటీసీ కడియం ఇందిరాపరమేశ్వర్ ఆదివారం మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి, మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, మంగదుడ్ల దశరథ, జక్కుల సాల్మన్, చిప్పలపల్లి ఉపేందర్, ఉమేష్, శివ, చంద్రశేఖర్, శ్రీకాంత్, శ్యాం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడికి నివాళి

తిరుమలగిరి : మాలిపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కేశిడి దేవిరెడ్డి ఇటీవల మృతి చెందారు. దీంతో అతడి చిత్రపటానికి ఆదివారం తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, డీసీసీబీ మాజీ చైర్మన్ సోమిరెడ్డి, పాలకుర్తి రాజయ్య, కేశిడి రవీందర్‌రెడ్డి, బత్తుల శ్రీను, సుంకరి జనార్దన్, రజనీకాంత్, కందుకూరి లక్ష్మయ్య, శాగంటి రాములు, సాయి తదితరులు ఉన్నారు.